ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

సోమవారం 12-1-2026 

**వరంగల్ :**

**వ్యవసాయ యాంత్రీకరణ పథకం ఎట్టకేలకు రైతులకు అందుబాటులోకి వచ్చింది. గత ప్రభుత్వం సుమారు 8 ఏళ్ల పాటు యాంత్రీకరణ పథకాన్ని అమలు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్ల తర్వాత ఈ పథకాన్ని అమలులోకి తీసుకువచ్చింది. ఈనెల 9న భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేటలోని రైతు మేళాలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు పథకాన్ని పునఃప్రారంభించారు. నిలిచిపోయిన యాంత్రీకరణ పథకాన్ని పునరుద్ధరిస్తూ 131182 వ్యవసాయ పరికరాలను 50శాతం రాయితీతో రాష్ట్రంలో రైతులకు అందించాలని నిర్ణయించారు. ఇందుకోసం బడ్జెట్లో రూ.101.93 కోట్లు కేటాయించారు. జిల్లాలో రైతు మేళాలు ఏర్పాటు చేసి సాగు పరికరాల పంపిణీ చేపట్టే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సంక్రాంతి నుంచి పరికరాల పంపిణీ ప్రక్రియ చేపట్టి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సాగు పరికరాల కోసం రైతులు ఇప్పటికే దరఖాస్తు చేసుకొని ఎదురుచూస్తున్న రైతులకు ఊరట కలుగనుంది.**

# ఎట్టకేలకు యాంత్రీకరణ



**జిల్లాలో సాగు పరికరాలకు 2369 దరఖాస్తులు**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించే వ్యవసాయ యాంత్రీకరణలో రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కింద కేంద్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తుంది. ఇందులో భాగంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా పరికరాల పంపిణీపై షెడ్యూల్ ఖరారు చేసిన యాంత్రీకరణలో జాప్యం రైతులను ఊరిస్తూ నిరాశ పరుస్తూవచ్చింది. గత సంవత్సరం సెప్టెంబరు 17 తేదీలోగా పరికరాలు రైతులకు అందించాల్సి ఉన్న యూరియా కొరత ఏర్పడి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో అధికారులు యూరియా సమస్యపై నిమగ్నం కావడంతో యాంత్రీకరణ పథకం పక్కన వెళ్లింది.



# సమ్మక్క సారలమ్మ జాతర తెలంగాణ ఆత్మ గౌరవ ప్రతీక

**ప్రపంచానికి జాతరను పరిచయం చేస్తాం**

**జాతర కోసం 251 కోట్లు వేచిస్తున్నాం**

**15 కల్లా జాతర పనులు పూర్తి**

**మేడారం లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

ఏటూర్ నాగారం జనవరి 11 ప్రజాజ్యోతి


సమ్మక్క సారలమ్మ జాతర కేవలం గిరిజనుల పండుగ మాత్రమే కాదు ఈ వేడుక తెలంగాణ గుండె చప్పుడు ఆత్మ గౌరవ ప్రతీక అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన మేడారంలో జాతర పనులను మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ తో కలిసి జాతర ఏర్పాట్ల పై సమీక్షించి తదుపరి మీడియా తో మాట్లాడారు. ఆతరువాత అమ్మవారులను దర్శించుకున్నారు. సమ్మక్క సారలమ్మ జాతర విశిష్టతను, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పేలా శాశ్వత నిర్మాణాలతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు జరుగుతున్నాయని తెలిపారు. ఈ జాతర ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం 251 కోట్లు ఖర్చు చేస్తుందని ఇందులో జాతర నిర్వహణ కోసం 150 కోట్లు శాశ్వతంగా గుడి నిర్మాణ పనులకు గాను 101 కోట్లు విచ్చిస్తున్నట్టు వివరించారు. నిధుల ఖర్చు చేయాల్సిన పనులు అన్ని విషయాలను మేడారంలో సమీక్షించి ఇక్కడికి ఇక్కడే నిర్ణయాలు

మిగతా 10లో...

# మద్యం బాటిళ్లపై లిక్కర్ దుకాణాల స్టిక్కర్లు

- మద్యం షాపు యజమానుల 'బెల్ట్' దందా- ఒక్కో వైన్స్‌కు ఆరు గ్రామాల్లో బెల్ట్ షాపులు

- ఎక్సైజ్ అధికారుల కనుసన్నల్లోనే వ్యాపారం








**పర్వతగిరి, జనవరి 11(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో మద్యం షాపు యజమానులు సిండికేట్ దందాకు తెరలేపారు. అధిక లాభాలు గడించేందుకు బెల్టుషాపుల నిర్వాహకులతో ఒప్పందం చేసుకుని అడ్డదారులు తొక్కుతున్నారు. మండలంలోని 33 గ్రామాల్లో ఐదు మద్యం షాపులు ఉన్నాయి. పర్వతగిరి లో రెండు, అన్నారం, ఏనుగల్ లో మూడు షాపులు ఉన్నాయి. ఒక్కో మద్యం షాపు యజమాని ఆరు గ్రామాల చొప్పున పంచుకుని, బెల్ట్‌షాపుల నిర్వాహకులు తమ షాపులోనే మద్యం కొనుగోలు చేయాలని నిబంధన పెట్టారు. కొనుగోలు చేసే మద్యం బాటిళ్లపై షాపు పేరుతో స్టిక్కర్లను అంటిస్తున్నారు. అయితే బెల్ట్‌షాపులకు అధిక ధరలకు మద్యం అమ్మకాలు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఇటీవల మండలంలో ఎక్సైజ్ అధికారులు అనుమానం ఉన్న బెల్టుషాపుల్లో తనిఖీలు చేశారు. మద్యం బాటిళ్లకు స్థానిక వైన్‌షాపు స్టిక్కర్ ఉండడంతో వదిలేశారు. మండలంలోని వైన్స్‌లోనే మద్యం కొనుగోలు చేయాలని, లేదంటే సీజ్ చేస్తామని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించినట్లు తెలిసింది. ప్రభుత్వం బెల్టుషాపులు ఎత్తేస్తామని చెప్పినా ఎక్సైజ్ అధికారులు మామూళు తీసుకుంటూ చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తమ షాపులో మద్యం కొనుగోలు చేయడం లేదనే అక్కసుతో ఇటీవల మండలంలో ఓ బెల్టుషాపు నిర్వాహకుడిని మద్యం వ్యాపారులే పట్టించినట్లు ప్రచారం జరుగుతోంది. **బెల్ట్ షాపులు బేజారు.** పల్లెల్లో బెల్టుషాపులు నిర్వహించడం నేరం. కానీ ఊరూరా మద్యం విక్రయించే బెల్టుషాపులు ఉన్నాయి. బెల్టుషాపుల నిర్వాహకులు ఒక్కో సీసాపై ఎమ్మార్పీ కంటే రూ.10 నుంచి రూ. 100 లాభంతో విక్రయిస్తుండగా.. వైన్షాపుల్లోనే అధిక ధరలకు విక్రయిస్తుండడంతో బెల్టుషాపుల నిర్వాహకులు బేజార్ అవుతున్నారు. మండలంలోని బెల్టుషాపుల నిర్వాహకులు ఆ దగ్గరలోని వైన్స్ షాపు నుంచే మద్యం కొనుగోలు చేయాల్సి ఉంటుంది. లేదంటే ఆబ్కారీ అధికారులు దాడులు చేసి పట్టుకుంటారు. దీంతో బెల్టాపుల నిర్వాహకులు మరింత ధరలు పెంచి అమ్ముతున్నారు. అయితే ఇది వారి వ్యాపారానికి కి ఇబ్బందిగా మారింది. మండలంలో ఎప్పుడూ లేని వి ధంగా మద్యం వ్యాపారులు సిండికేట్గా మారి ధరలు పెంచడంపై మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

# ఘనంగా జాతీయస్థాయి ఖోఖో పోటీలు ప్రారంభం

-గ్రామీణ క్రీడలకు ప్రభుత్వం పెద్ద పీట-మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వాకిటి శ్రీహరి




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 11,(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా జాతీయస్థాయి సీనియర్ మహిళలు, పురుషుల 58వ ఖోఖో పోటీలు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కాజీపేటలో ఆదివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడా మైదానాలు, మినీ స్టేడియంల నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా గ్రామీణ క్రీడలకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం క్రీడలను నిర్లక్ష్యం చేసిందని, తమ ప్రభుత్వం క్రీడల బడ్జెట్‌ను పెంచేందుకు చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఐదు రోజుల పాటు ఈ పోటీలు కొనసాగుతాయని రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి తెలిపారు. భారత ఖోఖో ఫెడరేషన్ సౌజన్యంతో తెలంగాణ ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ జాతీయస్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పోటీలలో దేశంలోని 29 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, రైల్వే, ఎయిర్‌పోర్ట్ అథరిటీ, ఆల్‌ఇండియా పోలీస్, కేంద్ర బెటాలియన్ల నుంచి 40 పురుషుల జట్లు, 39 మహిళల జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు. పోటీల ప్రారంభోత్సవానికి సూచికగా కాజీపేట ఫాతిమా బ్రిడ్జి నుంచి రైల్వే స్టేడియం వరకు సుమారు 2 వేల మంది క్రీడాకారులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ, దొంతి మాధవ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, జిల్లా గ్రంథలయ సంస్థ అధ్యక్షుడు అజీజ్‌ఖాన్, వివిధ రాష్ట్రాల ఖోఖో అసోసియేషన్ ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# సూరారం ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

యూనియన్ సభ్యులను సన్మానించిన సీఐ పులి రమేష్,ఎస్సై.అక్కినపల్లి ప్రవీణ్ కుమార్




**ఎల్కతుర్తి జనవరి 11 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సూరారం గ్రామంలో ఆటో యూనియన్ నూతన కమిటీని ఆదివారం అధికారికంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పులి రమేష్ మరియు స్టేషన్ హౌస్ ఆఫీసర్ అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ లను మర్యాదపూర్వకంగా కలిసి అభివాదం చేశారు. ఈ సమావేశంలో యూనియన్ కమిటీ బాధ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ కమిటీ అధ్యక్షుడిగా మౌటం చంద్రమౌళి మరియు గౌరవ అధ్యక్షుడిగా హింగే భాస్కర్, ఉపాధ్యక్షుడిగా బుగ్గ తిరుపతి, కార్యదర్శిగా వేముల రమేష్, కార్యదర్శిగా గడ్డం రమేష్, ప్రచార కార్యదర్శిగా ఎండి ఇమ్రాన్ (చోటు) లను నియమించారు. అలాగే కమిటీ సభ్యులుగా చల్లూరి వేణు, భాస్కర్, సదానందం, సంపత్, రమేష్, ఎండి హాజ్ ఇమ్రాన్, మల్లేశం, ప్రవీణ్, సదాశివుడు, సురేష్, వెంకటేష్, శంకర్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పనిచేస్తామని ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పులి రమేష్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ అక్కినపల్లి ప్రవీణ్ కుమార్, యూనియన్ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఓసీల డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా

ఓసీ సింహగర్జనలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 11, (ప్రజా జ్యోతి):** ఓసీల డిమాండ్లను,కోర్కెలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో ఓసి జేఏసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్ట్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో నిర్వహించిన సింహ గర్జన సభకు హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాలు, అన్ని కమ్యూనిటీల సమావేశాలకు హాజరవుతున్నామని, అదే విధంగా ఓసీల సమస్యలు, కోరికలను కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు తాను కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు. ఓసీల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వ స్థాయిలో చర్చ జరగేలా ప్రయత్నిస్తానన్నారు. క్రిమిలేయర్ ప్రవేశపెట్టి దాన్ని ఆమోదిస్తే అన్ని కులాలలో అన్ని వర్గాలకు అన్ని కమ్యూనిటీలకు సరైన న్యాయం జరుగుతుందని శాసనసభ్యులు రాజెందర్ రెడ్డి అన్నారు. ఈ సభలో మాజీ శాసనసభ్యులు టి. రాజేశ్వరరావు మాట్లాడుతూ ఎవరు దేశవ్యాప్తంగా కోరుకున్న ప్రధాని నరేంద్ర మోడీ ఈబిసి ప్రవేశపెట్టి దేశవ్యాప్తంగా ఓసీలకు కొంత ఊరట కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓసి జేఏసీ కన్వీనర్ గోపు జైపాల్ రెడ్డి, గంగు ఉపేంద్ర శర్మ,దుబ్బ శ్రీనివాస్, నాయకులు, వివిధ జిల్లాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ఓసి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# మోడీ ప్రభుత్వ కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడండి

**-జనవరి 17,18తేదీలలో జిల్లా వ్యాప్తంగా జరుగు జీపు జాతాను జయప్రదం చేయండి**

**-సిఐటియు,రైతు సంఘం పిలుపు**



**నర్సంపేట జనవరి 11 (ప్రజా జ్యోతి):**
నర్సంపేట లోని ప్రజా సంఘాల కార్యాలయం లో తెలంగాణ రైతు సంఘం, సిఐటియు,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి సమావేశం బి ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో పాల్గొన్న తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈసంపెల్లి బాబు, సిఐటియు రాష్ట్ర నాయకులు ఆరురీ కుమార్ మాట్లాడుతూ కేంద్రం లోని బిజెపి నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం గత 11సంవత్సరాల నుండీ ప్రజల పై భారాలు మోపుతూ దేశ సంపదను కార్పొరేట్ అధిపతులకు కారుచౌకగా అప్పచెపుతుందని అన్నారు. ఎన్నో పోరాటాల ద్వారా కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వినాశ కరమైన నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికుల శ్రమను కార్పొరేట్ యజమానులకు దారాదత్తం చేస్తున్నాడని,కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా 2005సంవత్సరంలో యు పి ఏ ప్రభుత్వం తీసుకువచ్చిన మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తుంగలో తొక్కి కూలీలకు పనులు చేసే అవకాశం లేకుండా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని,వినాశకరమైన విద్యుత్ సవరణ చట్టం తీసుకు వచ్చి ప్రజలపై విద్యుత్ భారాలు మోపుతుందని, మోడీ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఐక్యమై తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొరబోయిన కుమారస్వామి, సిఐటియు నాయకులు కందికొండ రాజు, నర్రా నాగ రాజు,లక్క రాజు, కార్తీక్, రుద్రరపు లక్ష్మీ,నరసింహరాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా జ్యోతి ఎఫెక్ట్...ఉప్పరపల్లి యాదాద్రి కుంట చెరువు కట్టకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు

**వార్త ప్రచురితమైన కొన్ని గంటలలోనే అధికారులు స్పందించారు**


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
11 Jan 2026 - Page 8

**ఉప్పరపల్లి యామాద్రి కుంట చెరువుకు పొంచి ఉన్న ముప్పు**
కట్టకు పడ్డ బుంగ.. నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు!
గ్రామస్తుల గుండెల్లో గుబులు.. ఏ క్షణమైనా కట్టకు ప్రమాదం!

చెన్నారావుపేట జనవరి 10 (ప్రజా జ్యోతి)
ఉప్పరపల్లి గ్రామ యామాద్రి కుంట చెరువు కట్ట ఇప్పుడు ఒక 'టైమ్ బాంబు'లా మారింది! లిఫ్ట్ పక్కనే ఉన్న ఈత చెట్టు వద్ద పడ్డ భారీ బుంగ కట్ట పునాదులను కదిలిస్తోంది. బుంగ గుండా నీరు ఉధృతంగా ప్రవహిస్తూ మట్టిని కరిగించేస్తుంటే, మరోవైపు కెనాల్ నీరు వచ్చి చేరుతుండటంతో చెరువు నిండు కుండలా మారుతోంది. నీటి మట్టం పెరిగితే ప్రవాహ వేగానికి కట్ట తెగిపోవడం ఖాయమని, అదే జరిగితే భారీ నష్టం జరుగుతుందని పలువురు గ్రామస్తులు రైతులు పేర్కొంటున్నారు.ఈ ప్రమాదం గురించి స్థానిక సర్పంచ్‌కు, ఇరిగేషన్ ఏఈ (రాజు)కి మొరపెట్టుకున్నా.. వారిలో కనీస స్పందన లేకపోవడం గమనార్హం. "కట్ట తెగి పరిసర ప్రాంతాలు మునిగిపోయాక వస్తారా?" అంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అలసత్వం వల్ల అన్నదాతల కష్టం, వారి భవిష్యత్తు అంధకారమయ్యేలా కనిపిస్తోంది.
**తక్షణం మేల్కోకపోతే విధ్వంసమే!**
ప్రమాదం ముంచుకొస్తున్నా ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టకపోతే భారీ నష్టం తప్పదని ఉప్పరపల్లి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**చెన్నారావుపేట జనవరి 11 (ప్రజా జ్యోతి) :**
చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామ పరిధిలోని యాదాద్రి కుంట చెరువు కట్టకు పడిన బుంగను ఇరిగేషన్ అధికారులు తక్షణమే పూడ్చివేసి రైతుల్లో భరోసా నింపారు.వివరాల్లోకి వెళ్తే...ఉప్పరపల్లి గ్రామంలోయాదాద్రి కుంట చెరువు కట్టకు బుంగ పడటంతో సాగునీరు వృధాగా పోతోందని, దీనివల్ల కట్ట బలహీనపడి తెగిపోయే ప్రమాదం ఉందని, తద్వారా సాగునీటి కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను వివరిస్తూ శనివారం రోజున (ప్రజా జ్యోతి దినపత్రికలో) కథనం ప్రచురితమైంది.ఈ కథనంపై ఇరిగేషన్ శాఖ అధికారులు మెరుపు వేగంతో స్పందించారు. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ డీఈ స్వామి నాయక్, ఏఈ నితిన్ ఆదివారం క్షేత్రస్థాయిలో చెరువును పరిశీలించారు. పరిస్థితి తీవ్రతను గుర్తించిన వారు, వెంటనే జెసిబి సహాయంతో పనులు ప్రారంభించి, బుంగ పడిన చోట మట్టిని నింపి పటిష్టమైన మరమ్మతులు చేపట్టారు. సాగునీరు వృధా కాకుండా అరికట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు,కాంగ్రెస్ క్లస్టర్ ఇంచార్జ్ తప్పేట రమేష్, వట్టే శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ప్రజలు రైతులు తదితరు పాల్గొన్నారు.తమ గోడును పత్రికా ముఖంగా సత్వరమే స్పందించి మరమ్మత్తులు చేపట్టే విధంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన 'మన ప్రజావాణి'కి,గ్రామ రైతులు హర్షంతో కృతజ్ఞతలు తెలియజేశారు.



# సీనియర్ జర్నలిస్ట్ మహేష్ చారికి ముక్తకంఠంతో పరామర్శ,

**టి ఆర్ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్**

**ఎల్కతుర్తి జనవరి 11 (ప్రజా జ్యోతి):**
ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, మీడియా రిపోర్టర్ కందుకూరి మహేష్ చారి కొన్ని రోజులుగా అనారోగ్య కారణాలతో హనుమకొండలోని ఓజస్ హాస్పిటల్‌లో చికిత్స పొంది తన స్వగ్రామం ఎల్కతుర్తికి చేరుకున్నారు. ఆదివారం విషయం తెలుసుకున్న ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షుడు హింగే భాస్కర్ సీనియర్ జర్నలిస్ట్, మీడియా రిపోర్టర్ కందుకూరి మహేష్ చారిని ఆరోగ్య పరిస్థితిని అడిగి పరామర్శించారు.ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ, మహేష్ చారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయనకు ధైర్య సాహసంగా ఉండాలని ధైర్యం ఇచ్చి అధైర్య పడద్దని మేమందరం ఉన్నామని ముక్తకంఠముతో ఈ సందర్భంగా అన్నారు.అలాగే ఆయన పూర్తిగా త్వరగా కోలుకుని మళ్లీ జర్నలిజం రంగంలో



క్రియాశీలకంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా ఉపాధ్యక్షుడు హింగే రవీందర్, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు కందుకూరి రాజన్న, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు శ్రీరామోజు సతీష్ చారి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సదానిరంజన్ సిద్ధాంతి, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యుడు నల్ల రాజిరెడ్డి, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యుడు అంబాల ప్రవీణ్, భాషబోయిన కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వీధి దీపాల పనులను ప్రారంభించినా

**సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి**

**చెప్పిన 24 గంటల్లోనే పనులు ప్రారంభం.. సంక్రాంతికి ఊరంతా జిగేల్.**



**చెన్నారావుపేట జనవరి 11 ( ప్రజా జ్యోతి):**
చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి తన ప్రత్యేకతను చాటుకున్నారు. నేనున్నాను.. నేను చూసుకుంటాను, అని మాట ఇవ్వడమే కాదు... ఆ మాటను చేతల్లో చూపించి గ్రామంలో వెలగని వీధి దీపాల సమస్యపై నిన్ననే గ్రామస్తులకు హామీ ఇచ్చిన సర్పంచ్ అన్నట్టుగానే నేడు యుద్ధప్రతిపాదికన నూతన వీధి దీపాల ఏర్పాటు పనులను స్వయంగా ప్రారంభించారు.గత కొంతకాలంగా గ్రామ శివారు ప్రాంతాల్లోనూ కొన్ని అంతర్గత వీధుల్లోనూ వీధి దీపాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన సర్పంచ్ తక్షణమే స్పందించారు. నిన్నటి సమీక్షలో ఇచ్చిన హామీ మేరకు నేడు పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ.చెన్నారావుపేట గ్రామ వ్యాప్తంగా సమస్య ఉన్న ప్రతి వీధిని పరిశీలించాం ఎక్కడైతే లైట్లు వెలగడం లేదో అక్కడ పాత వాటి స్థానంలో నూతన వీధి దీపాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.సంక్రాంతి పండుగ నాటికి గ్రామంలోని ప్రతి వీధి వెలుగులతో జిగేల్‌మనాలి అన్నదే తమ లక్ష్యంగా చెప్పుకొచ్చారు. చీకటి అనే మాటే వినిపించకుండా పనులు పూర్తి చేస్తామన్నారు.గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు తాను అహర్నిశలు కృషి చేస్తున్నానని, ఈ క్రమంలో గ్రామస్తులందరూ తనకు అండగా ఉండాలని కోరారు. అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ఫలితం మెరుగ్గా ఉంటుందని గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొంతి శ్రీనివాస్ ఒకటోవ వార్డు మెంబర్ రజిత సతీష్, రెండవ వార్డు మెంబర్ ఉప్పుల రాధిక రాజు, మూడోవ వార్డు మెంబర్ కోల విజయ్, నాలుగోవ వార్డు మెంబర్ అజ్మీర భారతి రాజు, ఆరవ వార్డు మెంబర్ కంకల అశ్విని రాజు, ఏడోవ వార్డు మెంబర్ లక్కరాజు, ఎనమిదోవ వార్డు మెంబర్ ఎల్ల గౌడ్, తొమ్మిదోవ వార్డు మెంబర్ గోడిశాల భవాని సురేందర్, పదోవ వార్డు మెంబర్ మూడు రమేష్, పదకొండవ వార్డు మెంబర్ ఈసంపల్లి ఐలయ్య, పన్నెండోవ వార్డు మెంబర్ కొమ్ముల పూలమ్మ బాబు, మాజీ సర్పంచ్ కుండే మల్లయ్య,జున్నుతుల మహేందర్ రెడ్డి,ధోని మణెమ్మ, మాజీ జెడ్పి కోఆప్షన్ మెంబర్ రఫీ, మూలుక సాంబయ్య, కందకట్ల సాంబయ్య, ఉప్పునూతుల రాజు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాలని ప్రజల సంక్షేమమే మా ధ్యేయం

**జిల్లా అధ్యక్షులు బట్టు కర్ణాకర్ - పట్టణ అధ్యక్షులు దేవన్**

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జనవరి 11.**
భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డ్ హనుమాన్ నగర్ కాలనీలో రాబోవుతున్న ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా మన కాలని ప్రజల సంక్షేమం కొరకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు పట్టణ ఇస్లావత్ అధ్యక్షులు దేవన్ ఆధ్వర్యంలో వార్డ్ ఇంచార్జీలు ఇప్పకాయల నర్సయ్య బ్రహ్మం గార్ల ఆలోచనల మేరకు జిల్లా అధ్యక్షులు బట్టు కర్ణాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని బోర్ ప్రారంభించడం జరిగింది... ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రేణుక, వార్డ్ అధ్యక్షులు , వార్డ్ పెద్దలు ఇస్త్రారీ (మేస్త్రీ), శేఖర్,అనంతరాజ్, అశోక్,రమేష్, భూక్యా శంకర్,తిరుపతి, జన్న శంకర్ వీరితో పాటు కాలని ముఖ్యులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు అండగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి జనవరి11 ప్రజా జ్యోతి : వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు బోయిని దేవేందర్ తండ్రి బోయిని కొమురయ్య గారిలి ఇటీవల మరణించగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ల ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను సహాయం చేసి.. మరియుబోయిని సారమ్మా ఇటీవల అనారోగ్యంతో చికిత్స తీసుకోగ వారిని పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, పార్టీ ముఖ్య నాయకులు లేతకుల మధుకర్ రెడ్డి, పరుపటి రవీందర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, గుడెల్లి వెంకటయ్య, బెల్లి ఎల్లయ్య, గాడిపెల్లి రాములు, గబ్బేట కొమురయ్య, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, బాధ వీరన్న, బాధ సుధాకర్, చెన్నంగి తదితరులు పాల్గొన్నారు.

# కొత్త తండాలో వీధి దీపాలు ఏర్పాటు చేసిన సర్పంచ్

### బద్దం సుగుణమ్మ



రాయపర్తి జనవరి 11 ప్రజా జ్యోతిః వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జగన్నాథపల్లి గ్రామపంచాయతీ లోని కొత్తతండాలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ సర్పంచ్ బద్దం సుగునమ్మ ఆధ్వర్యంలో మరియు 8వ వార్డు యూత్ ఆధ్వర్యంలో ఆదివారం వీధి దీపాల ఏర్పాటు కోసం గ్రామ పంచాయితీలో తీర్మానం చేయడం జరిగింది.అనంతరం పండుగ సందర్భంగా తండాలోని వాడ వాడల వీధి రోడ్లు డోజర్ బండితో శుభ్రం చేయడం జరిగింది. తండాను పరిశుభ్రంగా ఉంచడంలో భాగంగా రోడ్లపైకి ప్రజలు మట్టి కుప్పలను మరియు ప్లాస్టిక్ వ్యర్థాలను వేయరాదని నిర్ణయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్దం సుగుణమ్మ కుమారుడు బద్దం వీరేందర్ రెడ్డి, మరియు గుగులోత్ రాజు నాయక్ , 8వ వార్డు సభ్యులు గుగులోత్ విజయ వెంకన్న నాయక్, 7వ సభ్యులు బానోతు నరేష్, నుణావత్ సందీప్ వంశి,వెంకటేష్,అనిల్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# మానవాళి దోపిడి విముక్తికి మార్క్సిజమే శరణ్యం

### మోసపూరిత హామీల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలి

### ఎంసిపిఐ ఖియూరి డివిజన్ సదస్సులో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్




నర్సంపేట జనవరి 11 (ప్రజా జ్యోతి)ః నర్సంపేట మానవాళి దోపిడి విముక్తికి మార్క్సిజమే శరణ్యం అని ఎం సిపిఐ ఖియురి వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పెద్దారపు రమేష్ అన్నారు. మార్క్సిజం అధ్యయనం - ఆచరణ ఓంకార్ పాత్ర అనే అంశంపై డివిజన్ సదస్సును నర్సంపేట పట్టణంలోని ఓంకార్ భవన్ ఎం సిపిఐ ఖియురి కార్యాలయంలో ఎండి రాజా సాహెబ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు దోపిడి విస్తృతమవుతూ ప్రజల మధ్య అంతరాల పెరుగుతున్నాయని లాభాల పేరుతో పెట్టుబడిదారులు శ్రమజీవుల కష్టాన్ని దోచుకుంటూ పాలకుల సహకారంతో సంపదను సైతం కాజేస్తున్నారని ఈ క్రమంలో ప్రజలకు కనీస అవసరాలు అందని ద్రాక్షగా మారుతున్నాయని పెట్టుబడిదారులు కార్పొరేట్ శక్తుల ఆస్తులు అనేక రెట్లు పెరిగిపోతుండగా పేద మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలు భారీగా పడిపోతున్నాయని ఆకలి దారిద్రం నిరుద్యోగం ఆత్మహత్యలు నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని ఇలాంటి పరిస్థితులలో పోరాటాలే ఏకైక మార్గమని శాస్త్రీయ అవగాహనతో ఉద్యమాలను ఉదృతం చేసి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు . అందులో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీల అమలుకై మోసపూరిత వాగ్దానాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాల్సిన గురుతరమైన బాధ్యత ఎర్రజెండా కార్యకర్తలపై ఉందని సామాజిక రాజకీయ ఆర్థిక అంతరాలను రూపుమాపేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు.డివిజన్ లో పేరుకుపోయిన ప్రజా సమస్యలపై ప్రజా సమస్యలపై ఎక్కడికక్కడ పోరాటాలను చేపట్టాలని పిలుపునిచ్చారు.పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాపూరావు,వంగల రాగసుధ నాగెల్లి కొమురయ్య ,డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి,సింగతి మల్లికార్జున్ కలకోట్ల యాదగిరి ,ఎండి మా షూక్ ,దామ సాంబయ్య గాజుల వెంకటయ్య ,అనుమాల రమేష్ , మాజీ సర్పంచులు కర్నే సాంబయ్య గీస పాక కొమురయ్య ,బుడిమే సురేందర్ మోటం సురేష్ ,బుడిమే కుమార్ ,గటికే కోటేశ్వర్, ఎండి అలీ సాబ్,సిరిబొమ్మల భాస్కర్ , బండారి మల్లేష్ ,పవన్ కళ్యాణ్ , భాస్కర్ ,లాసాని బాబురావు,గుర్రం రవి,కేశెట్టి శ్రీను ప్రమీల ,నీల,చెక్క వెంకటయ్య ,

# నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికల బరిలో దిగనున్న "జనసేన పార్టీ"

### -నియోజకవర్గ ఇంచార్జ్ శివకోటి యాదవ్




నర్సంపేట జనవరి 11 (ప్రజా జ్యోతి)ః నర్సంపేట జనసేన పార్టీ అధిష్ఠానం తీసుకున్న నిర్ణయం మేరకు రాబోయే నర్సంపేట మున్సిపల్ ఎన్నికల బరిలో జనసేన పార్టీ పోటీకి సిద్ధంగా ఉందని నియోజకవర్గ ఇన్చార్జ్ మేరుగు శివకోటి యాదవ్ పార్టీ ముఖ్య నేతల సమక్షంలో ప్రకటన ద్వారా మీడియాకు తెలియజేశారు.అలాగే సంస్థాగతంగా జనసేన పార్టీ బలోపేతం దిశగా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ భావా జాలాన్ని,ఆశయాలను,తెలంగాణ ప్రాంతం పట్ల ఆయనకున్న అనుబంధాన్ని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లే విధంగా ముఖ్యంగా మహిళలు,యువత పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై కొత్తగా వచ్చే వారిని ఆహ్వానించి త్వరలో చేరికల కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.అలాగే నర్సంపేటలో జనసేన పార్టీ గెలుపే లక్ష్యం దిశగా త్వరలో తెలంగాణ రాష్ట్ర నాయకత్వం నర్సంపేటకి వస్తున్నందున నాయకులు,బరిలో నిలిచే ఆశావాహులు,నియోజకవర్గంలో ఉన్నటువంటి జనసైనికులు అందరూ సంసిద్ధంగా ఉండాలని పిలుపునిస్తూ, నర్సంపేట పట్టణ ప్రజలందరూ జనసేన పార్టీ తరపున వారు చేసినటువంటి అనేక సామాజిక,ప్రజాసేవ-పోరాట కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని రానున్న ఈ మున్సిపల్ ఎన్నికల్లో కొత్తగా బరిలో నిలుస్తున్న తమ జనసేన పార్టీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు ఒర్సు రాజేందర్,బొబ్బ పృథ్వీరాజ్,ఎలబోయిన దేవిడ్,రాపోలు సురేష్,సుధాగాని ప్రదీప్,ఆకారపు లహరి-మిలాన్,పొశాల కార్తీక్,నాగరాజు,అభిషేక్,బాలాజీ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# అలనాటి మధుర స్మృతుల కోసం ఒక్కటైన పూర్వ విద్యార్థులు

ఆత్మకూరు, జనవరి 11 (ప్రజాజ్యోతి): అలనాటి మధుర స్మృతులకోసం మళ్లీ ఒక్కరోజు అని విజయవాడ ఆర్థిక సమత మండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ చందా సత్యనారాయణ అన్నారు. ఆత్మకూరు మండలం లోని పెంచకలపేట జిల్లా పరిషత్ పాఠశాల 1975-76 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమావేశం ఆదివారం స్థానిక పాఠశాలలో జరిగింది. ఈ సమావేశానికి వరంగల్ పిల్లల వైద్యనిపుణుడు డాక్టర్ కందకట్ల నరహరి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథి సత్య నారాయణ మాట్లాడుతూ.. గ్రామాల మౌలిక సదుపాయాల కల్పనకు తమవంతు కృషి చేస్తానని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందేలా ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని అన్నారు. గత 51 సంవత్సరాల క్రితం చదివిన పాఠశాలలో కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బత్తిని అశోక్ గౌడ్, రేవురి నారాయణ రెడ్డి, నరిశెట్టి ప్రవీణ్ కుమార్, గజేందర్ రెడ్డి, మాధవ రెడ్డి, నిమ్మటూరి ప్రకాశం, బి జె కమలాకర్, పి బీమురావు తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.



# మేడారానికి పోటెత్తిన భక్తజనం -మేడారానికి బారులు తీరిన భక్తులు

## కిక్కిరిసిన సమ్మక్క-సారలమ్మ గద్దెలు- లక్షలది మంది భక్తులు రాక

**ఏటూర్ నాగారం జనవరి 11 ప్రజా జ్యోతి :**
మేడారం మహా జాతరమరో 18 రోజులు ఉండగానే ఆదివారం భక్తజనం మేడారానికి పోటెత్తింది. శనివారం సాయంకాలం నాలుగు గంటల నుంచి భక్తజనం మేడారం వైపు పరుగులు పెట్టగా ఆదివారం తెల్లవారుజామున మూడు గంటల నుండి వేలాది వాహనాలు మేడారం వైపు పరుగులు పెట్టాయి. ఆదివారం సెలవు రోజు సమయం కావడం తో లక్షలది మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకోవడానికి గద్దెల ప్రాంతంలో బారులు తీరారు. ఒకవైపు ఆరుగురు మంత్రులు మేడారంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించడానికి వస్తున్న క్రమంలో జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాటు చేయగా జిల్లా యంత్రాంగం భక్తుల ఏర్పాటులో నిమగ్నమైంది.గోవిందరావుపేట మండలం బాసర గ్రామం నుంచి నార్లాపూర్ వరకు వాహనాలు నిలిచిపోకుండా పలు దారుల గుండా మేడారం వైపు భక్తులను తరలించడానికి చర్యలు తీసుకున్నారు. జంపన్న వాగు కు చేరుకున్న వాహనాలను గద్దెల ప్రాంతానికి నేరుగా వెళ్లకుండా పలు ప్రాంతాల ద్వారా తరలించారు. ఈ క్రమంలో భక్తులు అనేక ప్రయాసలకు గురై గద్దెల ప్రాంతానికి చేరుకున్నారు. గద్దెల ముందు దాదాపు కిలోమీటర్ వరకు భక్తజనం అమ్మవార్ల దర్శనం కోసం క్యూ లైన్ లో నిలబడ్డారు. ఆదివారం సెలవు దినం కావడంతో పాటు సంక్రాంతి సెలవులు రావడంతో మన రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి తండోపతండాలుగా భక్తులు మేడారం



వైపు పరుగులు పెట్టారు.ఆదివారం ఉదయం 3 గంటల నుంచి ప్రారంభమైన దర్శనాలు సాయంత్రం మూడు గంటల వరకు యధావిధిగా కొనసాగుతూనే ఉన్నాయి. కాగా, జిల్లా కేంద్రానికి సమీపంలోని ములుగు గట్టమ్మ వద్ద భక్తుల సందడి నెలకొని ఉంది. ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో నుంచి పలు వాహనాలు, ఆర్టీసీ బస్సుల్లో వచ్చే భక్తులు గట్టమ్మ తల్లి వద్ద తలవంచందే ముందుకు సాగలేదు. దీంతో గట్టమ్మ తల్లి పరిసర ప్రాంతాలు భక్తులతో నిండిపోయింది. మేడారం, ఘట్టమ్మ తల్లి దేవాలయం వద్ద ఇసుక వేస్తే రాలనంత భక్తజనం నెలకొని ఉంది.

# గ్రామంలోని ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న గ్రామ సర్పంచ్

## -బోర్ మోటార్ ను పాలకవర్గంతో కలిసి ప్రారంభించిన సర్పంచ్

## -భూక్య శ్రీదేవి సమ్మయ్య

**రాయపర్తి జనవరి 11 ప్రజా జ్యోతి:**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం,బాలు నాయక్ తండాలో నూతనంగా సర్పంచిగా ఎన్నికైన బుక్య శ్రీదేవి సమ్మయ్య ఆదివారం స్థానిక నాయకులతో కలిసి గ్రామంలో పర్యటించారు, ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు నూతన భోర్ మోటార్ నూ పాలకవర్గంతో కలిసి ప్రారంభించినారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీదేవి సమ్మయ్య మాట్లాడుతూ గ్రామంలో ప్రధానంగా త్రాగు నీళ్ల సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడేవారు అని త్రాగు నీళ్ల సమస్యనూ పరిష్కారించడానికి భోర్ మోటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు,ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రేడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికీ కృషి చేస్తా అని తెలిపారు.ఈ కార్యక్రమంలో.. సెక్రెటరీ ఎం అనిల్,ఉప సర్పంచ్ బుక్య వీరన్న, గ్రామ పార్టీ



జుమ్మిలాల్, కారోభారీ భూఖ్య వెంకటేష్, నాయకులు భూక్య సురేందర్,గుగులోత్ కళ్యాణ్భూక్య వెంకటేష్, భానోతు వీరన్న,బానోత్ రమేష్,బానోత్ యాకుబ్, గుగులోత్ యాకుబ్, గుగులోత్‌లీగ్య,మహిళానాయకులుకమలమ్మ,బుజ్జి,కావలి,కమిలి, ప్రియాంక, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న 219వ జయంతి కార్యక్రమం ఘన నిర్వహణ

**నర్సంపేట జనవరి 11 (ప్రజా జ్యోతి):**
నర్సంపేట నియోజకవర్గంలో వడ్డెర సమాజ మహానీయుడు వడ్డే ఓబన్న 219వ జయంతి కార్యక్రమం (11 జనవరి 2026) వడ్డెర సంఘం అధ్యక్షులు ఓర్సు రాజేందర్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సామాజిక నాయకులు



కోదండరాం హాజరై మాట్లాడుతూ,వడ్డే ఓబన్న వడ్డెర సమాజానికి స్వాభిమానం, ఐక్యత, హక్కుల కోసం పోరాడిన నిజమైన ప్రజానాయకుడు అని అన్నారు. అన్యాయానికి ఎదురొడ్డి నిలబడి, వెనుకబడిన వర్గాల గౌరవం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు.ఈ సందర్భంగా వడ్డెర సంఘం అధ్యక్షులు ఓర్సు రాజేందర్ మాట్లాడుతూ,వడ్డే ఓబన్న వడ్డెర సమాజంలో జన్మించి, సమాజం ఎదుర్కొన్న అవమానాలు, వివక్షను దగ్గరగా చూసి ఎదిగిన పోరాట యోధుడు అని తెలిపారు.వడ్డెరలకు గౌరవం, గుర్తింపు, హక్కులు సాధించాలనే లక్ష్యంతో తన జీవితాన్ని పూర్తిగా సమాజానికే అంకితం చేశారని అన్నారు. ప్రజలను ఐక్యంగా సంఘటితం చేసి, స్వాభిమానం కలిగించిన నాయకుడిగా వడ్డే ఓబన్న చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు.వడ్డే ఓబన్న శరీరంగా మన మధ్య లేకపోయినా,ఆయన చూపిన ఆశయాలు, పోరాట స్ఫూర్తి ఈరోజుకీ వడ్డెర సమాజాన్ని ముందుకు నడిపిస్తున్నాయి. వడ్డెర పొలంలో పుట్టినవాడిగా వడ్డే ఓబన్న 219వ జయంతిని నిర్వహించడం తనకు గర్వకారణమని, ఆయన ఆశయాలను కార్యరూపంలో కొనసాగించడమే మనం ఆయనకు చేసే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘ సీనియర్ నాయకులు ఓర్సు తిరుపతిరాపోలు శ్రీనుఓర్సు సాంబయ్యరాఫోలు రాములుసంపంగి సాలయ్యతో పాటు నాయకులు, యువత, పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొని వడ్డే ఓబన్న 219వ జయంతి వేడుకలను విజయవంతం చేశారు.యువతకు సందేశం:వడ్డే ఓబన్న జీవితం నుంచి స్ఫూర్తి పొంది,చదువు,ఐక్యత,సమాజ సేవను లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగాలని యువతను కోరుతున్నాం.

# నేషనల్ గేమ్స్ లో సత్తా చాటిన అక్కల్ చెడ యువకుడు




**చెన్నారావుపేట జనవరి 11 ( ప్రజా జ్యోతి):** చెన్నారావు పేట మండలం అక్కల్ చెడ గ్రామ యువకుడు భూక్య ప్రకాష్ సత్తా చాటాడు..నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆశీస్సులతో గ్రామానికి చెందిన భూక్య ప్రకాష్ ఒరిస్సా రాష్ట్రంలోని కటక్ లో జరిగిన 33 వ జూనియర్ నేషనల్ ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ లో గోల్డ్ మెడల్ సాదించినట్లుగా యువకుని తల్లి దండ్రులు భూక్య స్వరూప-రవి లు తెలిపారు.. ఈ సందర్భంగా యువకుడు అండర్19 నేషనల్ ఛాంపియన్షిప్ సాధించడం పట్ల తల్లి దండ్రులు తాత నానమ్మ పెద్దనాన్నలు మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ - సరిత గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ భూక్య శ్రీనివాస్-శ్రేదేవి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. మారుమూల ప్రాంతంలోని అక్కల్ చెడ గ్రామంలో మట్టిలో మాణిక్యమైన భూక్య ప్రకాష్ నేషనల్ గోల్డ్ మెడల్ సాధించడం గర్వంగా ఉందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు..యువకుడు ప్రకాష్ హైద్రాబాద్ లోని హకీం పేట స్పోర్ట్స్ పాఠశాలలో విద్యాబ్యాసం పూర్తి చేసి ప్రస్తుతం పూణేలో స్పోర్ట్స్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు..ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ అక్కల్ చెడ గ్రామాన్ని జాతీయ స్థాయిలో నిలిపిన యువకుడు ప్రకాష్ మరిన్ని విజయాలు సాధించాలని ఈ సందర్భంగా గ్రామస్థులు కుటుంబ సభ్యులు కోచ్ ఉపాధ్యాయులు అభినందించారు.

# అభివృద్ధి పనులను పర్యవేక్షించిన

## -పీసీసీ సభ్యులు పెండెం రామానంద్



**నర్సంపేట జనవరి 11 (ప్రజా జ్యోతి):**
నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత దొంతి మాధవరెడ్డి సహకారంతో నర్సంపేట మున్సిపాలిటీలోని 25వ వార్డులో సరోజినీదేవి రోడ్డు వీరభద్ర రైస్ మిల్ నుండి నర్సంపేట మెయిన్ రోడ్ కోర్టు వరకు జరుగుతున్న సీసీ రోడ్లు సైడ్ కాలువల నిర్మాణ పనులను వార్డులో దాదాపు 70లక్షలతో జరుగుతున్న ఇతర అభివృద్ధి పనులను పర్యవేక్షించిన టీపీసీసీ సభ్యులు స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ పెండెం లక్ష్మీరామానంద్.ఈ కార్యక్రమంలో నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి,సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి రమేష్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పంబి వంశీకృష్ణ, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత



రంజిత్,గుడికందుల నదానందం,కొర్ర రాహుల్, భూక్య గణేష్, పర్శ వెంకన్న, కీసరి భార్గవ్,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విజ్ఞాన విహారయాత్ర



**వరంగల్ సిటీ, జనవరి 11(ప్రజాజ్యోతి):** నగరంలోని గీసుకొండ మండలం ధర్మారం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై సాంబయ్య మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఆదివారం విజ్ఞాన విహారయాత్ర చేపట్టారు. యాత్రలో భాగంగా విద్యార్థులు యాదగిరి లక్ష్మీ నరసింహస్వామి దైవ క్షేత్రం, చారిత్రాత్మకమైన కట్టడం గోల్కొండ కోట, బిర్లా మందిరం, రాష్ట్ర సచివాలయం, రాష్ట్ర అమరవీరుల స్మారక చిహ్నం, భారతదేశంలో 125 అడుగుల ఎత్తైన అంబేద్కర్ విగ్రహం, ట్యాంక్ బండ్ పై ఉన్న విగ్రహాలను మరియు మూసి పరిసర ప్రాంతం మరియు విశిష్టాత్మకమైన వెంకటేశ్వర ఆలయం స్వర్ణగిరి సందర్శించి ఒకరోజు పర్యటనను పూర్తి చేసుకుని తిరిగి పాఠశాలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా వైజ్ఞానిక సందర్శనలో చారిత్రక విషయాలను, హైదరాబాద్ యొక్క ప్రాముఖ్యత మరియు తెలంగాణ రాజధాని యొక్క విశిష్టతలు వివరించగలుగుతున్నందుకు సంతోషంగా ఉందని తెలియజేశారు. అదే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులు హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ యాత్రలో శ్రీరాశిరెడ్డి, మల్లయ్య, కుమారస్వామి, మల్సూర్, కుమారస్వామి, భారతి, మంజుల, బోధనేతర సిబ్బంది లావణ్య, రాధిక, సురేష్ పాల్గొన్నారు.

# బాలలకు పతంగుల పంపిణీ



**వరంగల్ సిటీ, జనవరి 11(ప్రజాజ్యోతి):** నగరంలోని శంభునిపేట 41వ డివిజన్ పరిధి విశ్వనాథ కాలనీలో కాలనీల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కర్నె రవీందర్ చిన్నపిల్లలకు పతంగులు పంపిణీ చేశారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గత పదేళ్లుగా ప్రతి సంవత్సరం పండుగకు ముందే పిల్లలకు ఆనందాన్ని అందించే ఈ కార్యక్రమాన్ని ఆయన నిరంతరంగా నిర్వహిస్తున్నారు. ఇంటర్నెట్, మొబైల్ ఫోన్లకు అలవాటు పడుతున్న ఈ కాలంలో పిల్లలకు మన సంప్రదాయ పండుగల ప్రాముఖ్యతను తెలియజేసి, బయట ఆడుకునే అలవాటు పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రతిఒక్కరు తమ పిల్లలకు మన పండుగల ప్రాముఖ్యతలను తెలియచేసి ఆచరించే విధంగా చూడాలన్నారు.

# మర్యాదపూర్వకంగా కలిసిన 16 చింతల్ తండా బిఆర్ఎస్ నాయకులు



**చెన్నరావుపేట జనవరి 11 (ప్రజా జ్యోతి):** నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన 16 చింతల్ తండ గ్రామస్తులు 16 చింతల్ తండ గ్రామానికి చెందిన పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా గ్రామస్తులు తమ గ్రామానికి సంబంధించిన పలు అంశాలపై ఆయనతో చర్చించారు. గతంలో గ్రామాభివృద్ధికి ఆయన అందించిన సహకారాన్ని గుర్తుచేసుకుంటూ, మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి కి వారు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో: మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న . బానోత్ లక్ష్మణ్ నాయక్. మండల నాయకులు ములుక సాంబయ్య కవి.గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోతు నరసింహ. బానోత్ సుక్య. ధరావత్ వీరన్న. భానోత్ జుమ్లాల్. రాజా. సుమన్. హరిచంద్. వార్డు మెంబర్లు. గ్రామ ప్రజలు. రైతులు. మహిళ. ముఖ్య నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన త్రిగుణిత అష్టావధానం

**వరంగల్ సిటీ, జనవరి 11(ప్రజాజ్యోతి):** కాకతీయ పద్య కవితా వేదిక వారి ఆధ్వర్యంలో నగరంలోని హన్మకొండలో గల టిటిడి కళ్యాణ మండపంలో ఆదివారం త్రిగుణిత అష్టావధాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యారణ్య వేదికగా చేపూరి శ్రీరామ్ త్రిగుణిత అష్టావధానానికి ముఖ్య అతిథిగా కేయూ తెలుగు విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ చిర్రా రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ద ప్రతిష్టులైన అవధానులు పూర్వ రంగమున ఎంతో కృషి చేశారని వారిలో కోవెల సంపత్ కుమారాచార్య మరియు ఇందారపు కిషన్ రావు లు పేర్కొనదగినవారని అవధాన విద్యకు ఓరుగల్లు ఎంతో ప్రఖ్యాతి పొందినదని పేర్కొన్నారు. నేటితరం అవధాన విద్యను భర్తీ చేయాలని సూచించారు. ఈ సమావేశానికి సంచాలకులుగా కంది శంకరయ్య వ్యవహరించగా యెల్లంభట్ల నాగయ్య, టీటీడీ నిర్వాహకులు రఘువీర్ హాజరై టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ వారి రామాయణం, భగవద్గీత పుస్తకాలను కానుకగా అందజేశారు. నిషిద్ధాక్షరి, సమస్య, దత్తపది, వర్ణన ,న్యస్తాక్షరి మొదలగు అంశాలను అవధాని అద్భుతంగా పూరించారు. అందరికీ అన్నావజ?ల సోంబాబు శర్మ వేద ఆశీర్వచనం అందించారు. త్వరలో శతావధానం కూడా ఉందని తెలియజేసారు. ఈ అవధానంలో పృచ్ఛకులుగా జీడికంటి శ్రీనివాసమూర్తి, నన్నపరాజు రమేశ్వర రాజు, కొండ యాదగిరి, శ్రీహర్ష, రమాదేవి, అడ్డగూడి ఉమాదేవి, శ్రీదేవి, విష్ణుమూర్తి కరుణాసాగర్, భగవాన్ దాసు, శ్రీనివాసు, బాబు, గొట్టె రమేశ్, రవీంద్రనాథ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# కోనాపురంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

## విజేతలకు బహుమతులు అందజేత






**చెన్నారావుపేట జనవరి 11 ( ప్రజా జ్యోతి ) :** చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆదివారం ముందస్తు ముగ్గుల పోటీలు వైభవంగా జరిగాయి. గ్రామ సర్పంచ్ మైదం రాకేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో గ్రామ మహిళలు అత్యంత ఉత్సాహంతో పాల్గొని, రంగురంగుల ముగ్గులతో తమ కళాపోషణను చాటారు.నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి కేఎంశీఎం దొంతి కాంతమ్మ జ్ఞాపకార్థం విజేతలకు మరియు పాల్గొన్న ప్రతి మహిళకు సర్పంచ్ బహుమతులు అందజేశారు. పోటీ ల్లో పాల్గొన్న వారిలో ప్రథమ బహుమతి: ఎరుకల రాధిక, ద్వితీయ బహుమతి: ఉప్పుల వర్షతృతీయ బహుమతి: గొటుకుల జ్యోతి,అదనపు బహుమతి: బోనగిరి రాధిక లు గెలుచుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మైదం రాకేష్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మహిళల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే ఇటువంటి పోటీలు నిర్వహిస్తున్నామని, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రమీల, ఉప సర్పంచ్ నరసింహారావు, మహిళా సంఘాల ప్రతినిధులు, వార్డు సభ్యులు మరియు గ్రామ యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల పరామర్శ



**పరకాల, జనవరి 11,(ప్రజా జ్యోతి):** పరకాల రూరల్ మండలం హైబోత్ పల్లి గ్రామానికి చెందిన బీజేపీఎం జిల్లా నాయకులు దయ్యాల దేవరాజ్ అన్న నరేందర్ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సహాయం అందచేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ డా. పెసరు విజయచందర్ రెడ్డి, మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. సిరంగి సంతోష్ కుమార్.ఈ కార్యక్రమంలో పరకాల మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్ , ఆత్మకూరు మండల అధ్యక్షులు ఉప్పుగాళ్ల శ్రీకాంత్ రెడ్డి , దామెర మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ , మండల ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నర్సయ్య , ఉప సర్పంచ్ కాలే సంపత్ బిజెపి నాయకులు శ్రీకాంత్, సుమంత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు క్రికెట్ బ్యాట్ కిట్ అందజేసిన బిట్ల కిరణ్ కుమార్



**లింగాల గణపురం, జనవరి, 11 (ప్రజా జ్యోతి):** మండలంలోని కుందారం గ్రామంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిట్ల బాబు తనయుడు కిరణ్ కుమార్ గ్రామంలోని క్రీడాకారులకు యువతకు క్రికెట్ బ్యాట్ కిట్టు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని యువత చదువుతోపాటు క్రీడల్లో ముందుండాలని విద్యతోపాటు శారీరక క్రీడల్లో ముందుండాలని యువత మత్తు వ్యసనాలకు లోను కాకుండా మంచి మార్గంలో నడవాలని సొంత వ్యాయామంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని యువత మంచి మార్గంలో నడవడానికి నా వంతు సహాయంగా ఎప్పుడు ముందుండి నడిపిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా కుందారం యువత కృతజ్ఞతలు తెలియజేశారు.

# అంతర్జాతీయ పారా త్రోబాల్ పోటీలకు నెక్కొండ ఆణిముత్యం రాజశేఖర్ ఎంపిక

**శ్రీలంకలో రజత పతకంతో సత్తా చాటిన వరంగల్ బిడ్డ**

**ఫిబ్రవరి 14 నుండి ఇండోనేషియాలో క్రీడలు: ఆర్థిక ఇబ్బందుల్లో క్రీడాకారుడు**

**ఆదుకోవాలని దాతలకు, ప్రభుత్వానికి విన్నపం**



**నెక్కొండ, జనవరి 12 (ప్రజా జ్యోతి):** వైకల్యం శరీరానికే కానీ సంకల్పానికి కాదని నిరూపిస్తున్నాడు వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామానికి చెందిన పారా అథ్లెట్ మంకాల రాజశేఖర్. బాల్యం నుంచే పోలియోతో ఒక కాలు స్వాధీనం తప్పినా, మొక్కవోని దీక్షతో క్రీడల్లో రాణిస్తూ జాతీయ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగారు. ఇటీవల శ్రీలంకలో జరిగిన సౌత్ ఏషియన్ పారా త్రోబాల్ కప్‌లో భారత జట్టు తరపున ఆడి రజత పతకం సాధించి తెలంగాణ గర్వపడేలా చేశారు. ఈ ప్రతిభను గుర్తించిన సెలెక్టర్లు వచ్చే ఫిబ్రవరి 14 నుండి 18 వరకు ఇండోనేషియాలో జరగనున్న అంతర్జాతీయ పారా త్రోబాల్ ఛాంపియన్‌షిప్‌కు రాజశేఖర్‌ను ఎంపిక చేశారు. రాజశేఖర్ ప్రయాణం ఎందరికో స్ఫూర్తిదాయకం. 2015 నుండి 2018 వరకు అనేక రాష్ట్ర స్థాయి పోటీల్లో మెడల్స్ సాధించిన ఆయనకు 2019లో జరిగిన ఒక ట్రాక్టర్ ప్రమాదం పెద్ద అడ్డంకిగా మారింది. అప్పటికే పోలియో ఉన్న కాలుకే తీవ్ర గాయమై రాడ్లు వేయాల్సి వచ్చింది. ఆట ముగిసిందనుకున్న చోట నుండే ఆత్మవిశ్వాసంతో మళ్లీ ప్రయాణం మొదలుపెట్టారు. 2023లో తిరిగి మైదానంలోకి అడుగుపెట్టి, కఠిన శ్రమతో 2024లో జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో మెరిశారు. తమిళనాడులో జరిగిన జాతీయ పోటీల్లో అద్భుత ప్రదర్శనతో అంతర్జాతీయ వేదికపై ఆడే అవకాశాన్ని దక్కించుకున్నారు.ప్రస్తుతం ఇండోనేషియాలో జరగబోయే ప్రతిష్టాత్మక పోటీల్లో పాల్గొనేందుకు రాజశేఖర్ సిద్ధమవుతున్నారు. అయితే విదేశీ ప్రయాణ ఖర్చులు, వసతి, శిక్షణకు అవసరమైన నిధులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన తనకు దాతలు, ప్రభుత్వం ఆర్థికంగా తోడ్పాటు అందిస్తే అంతర్జాతీయ స్థాయిలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తానని రాజశేఖర్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు, దాతలు ముందుకొచ్చి సహాయం గూగుల్ పే, ఫోన్ పే ద్వారా 9652178012 చేస్తే అంతర్జాతీయ వేదికపై భారత జెండాను మరింత ఎత్తుకు ఎగరవేసి, ఎందరో వికలాంగ క్రీడాకారులకు ప్రేరణగా నిలుస్తాడని స్థానికులు నెక్కొండ వాసులు కోరుకుంటున్నారు.

# కోటగుళ్లలో తొర్రూర్ ఆర్డీవో కార్యాలయ ఎఓ తాసిల్దార్ ప్రత్యేక పూజలు





**గణపురం ప్రజాజ్యోతి జనవరి 11:** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో తొర్రూర్ ఆర్డీవో కార్యాలయ ఎఓ తాసిల్దార్ కుమ్మరి కుంట్ల అనిల్ కుమార్ శైలజ దంపతులు ఆదివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోట గుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాలను తాసిల్దార్ దంపతులు అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన యూత్ కమిటీ



**భూపాలపల్లి రూరల్ జనవరి 11 ప్రజాజ్యోతి :** భూపాలపల్లి మండలంలోని కమలాపూర్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ యూత్ అందరు కలిసి క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగింది ఈ క్రికెట్ క్రీడా పోటీ ప్రారంభానికి ముఖ్య అతిథిగా వచ్చేసినటువంటి కమలాపూర్ గ్రామ సర్పంచ్ సభావాత్ వెంకట్రామ్ మాట్లాడుతూ క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆడుకోవాలని సూచించారు అదేవిధంగా క్రీడలు ఆడడం వలన శరీరకంగానే కాదు మానసికంగా కూడా ఎంతో ఉత్సాహంగా ఉంటారని తెలిపారు అందరూ కలిసిమెలిసిగా ఆడుకొని ఈ యొక్క క్రికెట్ టోర్నమెంట్ ని విజయవంతం చేయాలని సూచించారు. కమలాపూర్ గ్రామ ఉపసర్పంచ్ కొమ్మెర ప్రభాకర్ మాట్లాడుతూ క్రీడలు ఆడడం వలన యువకులందరూ ఎంతో ఉత్సాహంగా ఉంటారని తెలియజేస్తూ క్రీడాకారులు అందరికీ ఆల్ ద బెస్ట్ చెప్పారు అదేవిధంగా గ్రామ మాజీ సర్పంచ్ బొంద్ల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో కాకుండా మండల స్థాయి జిల్లా స్థాయిలోకి వెళ్లాలని క్రీడాకారులకు తెలియజేస్తూ ఈ క్రికెట్ టోర్నమెంట్ ని ఇలాంటి విభేదాలు లేకుండా సంపూర్ణంగా పూర్తి చేయాలని తెలియజేశారు అదేవిధంగా క్రీడాకారులు అందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పారు ఈ కార్యక్రమంలో కమలాపూర్ గ్రామ సర్పంచ్ సభావత్ వెంకట్ రామ్ ఉపసర్పంచ్ కొమ్మెర ప్రభాకర్ మాజీ సర్పంచ్ బొంద్ల ప్రవీణ్ కుమార్ వార్డు సభ్యులు దుర్గ ప్రకాష్ దేవేందర్ బొడిగ దేవేందర్ గ్రామస్తులు తాళ్లపల్లి ప్రభాకర్ కొమ్మెర మొగిలి పాలకుర్తి అశోక్ సభావాత్ రాజు అదేవిధంగా యూత్ సభ్యులు జనగాం శివకుమార్ అజయ్ రాజేష్ రాకేష్ రిత్విక్ కుమార్2ర్ రాజేందర్ కళ్యాణ్ శ్రీకాంత్ వేణు మధు సుమిత్ గణేష్ తదితరులు పాల్గొన్నారు

# మేడారం జాతర అభివృద్ధి పనుల పర్యవేక్షణలో మంత్రి సీతక్క



**ఏటూర్ నాగారం జనవరి 11 ప్రజా జ్యోతి :** సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద జరుగుతున్న పనులను మరియు హరిత హోటల్ క్రాస్ వద్ద జరుగుతున్న సర్కిల్ సుందరీకరణ పనులను అలాగే ఊరట్టం క్రాస్ వద్ద సుందరీకరణ పనులను,జంపన్న వాగు వద్ద దుస్తులు మార్చుకునే గదులు ,స్నాన ఘట్టాల వద్ద ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ , ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ , ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో మంత్రి సీతక్క పరిశీలించారు.

# పార్క్ పనులు పరిశీలించిన మంత్రి సీతక్క



**ఏటూర్ నాగారం జనవరి 11 ప్రజా జ్యోతి :** సమ్మక్క సారలమ్మ గద్దెల సమీపంలో అడవి శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న పార్కు పనులను మంత్రి సీతక్క డి ఆఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్ తో పరిశీలించారు.మంత్రి సీతక్క తో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ,జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ , ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి , టిపీసీసీ ప్రధాన కార్యదర్శి మల్లడి రాంరెడ్డి పంచాయతీ రాజ్ స్టేట్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి జిల్లా నాయకులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత

**టేకుమట్ల జనవరి 11 ప్రజాజ్యోతి న్యూస్ :** టేకుమట్లమండలంలోని బోర్నపల్లి మానేరు వాగు సమీపంలో మూడువేర్వేరువాహనాల్లో 90 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం సివిల్ సప్లై డిపార్ట్మెంట్ అధికారులు పట్టుకొని స్వాధీనపరుచుకున్నట్లు తెలిపారు.గోరి కొత్తపల్లి మండలం విజయపల్లికి చెందిన బొమ్మల శ్రీధర్,జక్కుల శ్రీకాంత్,అలాగే రేగొండ మండలం కొడవటంచ గ్రామానికి చెందిన కట్ల శ్రీనివాస్ రేగొండ, కొత్తపల్లి మండలాల్లో ప్రభుత్వం పేదలకు పంపిణీ చేస్తున్న పిడిఎస్ బియ్యాన్ని తక్కువధరకుకొనుగోలు చేసి మహారాష్ట్ర లోని సిరివంచకు వెళ్లి ఎక్కువధరకుఅమ్ముతున్నట్లు గుర్తించారు. వాహనాలల్లోతీసుకువెళు తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు.



# నాణ్యతతో కూడిన రోడ్లు వేయండి కెవిపిఎస్) జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీధర్



**మహాముత్తారం జనవరి 11. ప్రజాజ్యోతి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం నుండి మహాముత్తారం మండలం పెగడపల్లి వరకు మేడారం జాతర దృష్ట్యా రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.ఈ సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీధర్ మాట్లాడుతూ కాంట్రాక్టర్ నాణ్యతలేని రోడ్డు వేయడం వలన వేసిన పది రోజులకే రోడ్లు పగుళ్లు తేలడం మరియు రోడ్డు కుంగిన కాడ డెత్ రోడ్ వేసుకోవడం వల్ల మళ్లీ పగులు తేలడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశాడు. అట్లాగే ఇప్పటికే ప్యాచ్ వర్క్ చేపట్టిన నాణ్యతలేని రోడ్డు వెయ్యడం వలన పగుళ్లు తేలుతున్నాయన్నారు. పగుళ్లు కనబడకుండా రాళ్లు ఉసిక కలిపి రోడ్డు పగిలిన కాడ కనబడకుండా పోయడం జరుగుతుందని కానీ అది కచ్చితంగా నాణ్యత లేనట్లుగా కనబడుతుందని అన్నారు. అధికారులు రోడ్డు ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు రోడ్లను పరిశీలించటం లేదని అన్నారు. మళ్లీ రోడ్డు పునర్నిర్మాణం చేయాలని అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఫిట్ నెస్ తో ఆత్మ విశ్వాసం జనగామ డీసీపీ రాజ మహేంద్ర నాయక్

### స్వామి జిమ్ సెంటర్ లో పుష్ అప్స్ పోటీల సందడి



**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 11 (ప్రజాజ్యోతి) :** యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఫిట్నెస్ పై దృష్టి సారించాలని, దీనివల్ల ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ సూచించారు. ఆదివారం జనగామ పట్టణంలోని స్వామి జిమ్ సెంటర్లో పుష్ అప్స్, షోల్డర్, ఓవర్‌హెడ్ ప్రెస్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వ్యాయామంతో శరీర దృఢత్వమే కాకుండా ఆలోచన శక్తి, క్రమశిక్షణ మెరుగుపడుతుందని అన్నారు. యువకులకు తక్కువ ఖర్చుతో శిక్షణను ఇచ్చి రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రోత్సహిస్తున్న జిమ్ సెంటర్ నిర్వాహకుడు స్వామిని అభినందించారు. పోటీల్లో 250 పుష్‌అప్స్ తో పరుషరాము విజేతగా, 160 పుష్‌అప్స్ చేసిన అఖిల్ రన్నరప్‌గా నిలిచారు. అలాగే షోల్డర్, ఓవర్‌హెడ్ ప్రెస్ పోటీల్లో శ్రవణ్ విజేతగా, వెంకటేష్ రన్నరప్‌గా నిలిచారు. విజేతలందరికీ డీసీపీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనగామ సీఐ సత్యనారాయణ రెడ్డి, లింగాలఘణపురం మాజీ ఎంపీపీ రాజు, కలెక్టర్ సీసీ రాజు, సత్యపాల్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# రజక సంఘం భవన నిర్మాణానికి కృషి చేస్తా : సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్



**కొడకండ్ల, జనవరి 11 (ప్రజాజ్యోతి) :** కొడకండ్ల మండల కేంద్రంలో రజక సంఘం భవనం నిర్మాణానికి స్థానిక శాసన సభ్యులు యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి సహకారంతో కృషి చేస్తానని సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ ఆదివారం అన్నారు. రజకులు ఐక్యమత్యంతో ఉండాలని సమష్టి గా ఎమ్మెల్యే సహకారంతో కలిసి భవిష్యత్తులో అభివృద్ధి పనులు చేసుకుందామని వివరించారు. అనంతరం సర్పంచ్ దంపతులకు, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులకు సంఘం సభ్యులు సన్మానం చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎం.డి. షన్ను, వార్డ్ సభ్యులు అందే అరుణ్ కుమార్, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్తన్న



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 11 :** గణపురం మండల పరిధిలోని అప్పయ్య పల్లి గ్రామంలో నూతన రేషన్ షాపును ఆదివారం భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బట్టు కర్ణాకర్ తో కలిసి రేషన్ షాపులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ అందించే ఉచిత సన్న బియ్యం పథకాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు పిల్లి రాజయ్య ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఆదివారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది ఇదే గ్రామానికి చెందిన ఎలబోయిన ఎర్ర మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఎనిమిదవ రోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. అనంతరం అంబటి లక్ష్మి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మృతిచెందగా మూడవరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి చిత్రపటానికి ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎలుకపెల్లి రమేష్, ఉపసర్పంచ్ కనపర్తి వినయ్ కుమార్, పిఏసిఎస్ చైర్మన్ కన్నబోయిన కుమార్,గ్రామ శాఖ అధ్యక్షులు కొడారి రవీందర్ సీనియర్ నాయకులు మార్నేని ఉపేందర్ రావు దోమల రాజయ్య కొడాలి రవీందర్ ప్రభాకర్ రెడ్డి మాజీ సర్పంచ్ రమా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఘనంగా శ్రీ ఒడ్డె ఓబన్న జయంతి వేడుకలు



**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 11 (ప్రజాజ్యోతి) :** ఆదివారం శ్రీ ఒడ్డె ఓబన్న జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము తరఫున అధికారికంగా జనగామ జిల్లాలోని కలెక్టరేట్ ఐడిఓసి ప్రాంగణంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎన్.ఎల్.నరసింహారావు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. మాచర్లబిక్షపతి, పండుగ హరీష్, వడ్డెర కుల సభ్యులు అల్లేపు రాములు, శివరాత్రి దుర్గయ్య, శివరాత్రికుమార్ ,శివరాత్రి రాజు, రవీందర్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది హాజరై ఈ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు.

# మున్నూరు కాపు నూతన కార్యవర్గ ఎన్నిక



**ఖానాపురం/జనవరి 11:(ప్రజా జ్యోతి):** ఖానాపురం మండలం బుధరావుపేటలో ఆదివారంమున్నూరు కాపు సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షుడు శేరి మధు, ఉప అధ్యక్షులు పసునూరి రమేష్, చెంచల కృష్ణ, ప్రధాన కార్యదర్శి మహాలక్ష్మి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి రాగం తిరుపతి, వాసంశెట్టి వెంకటనారాయణ, కోశాధికారి పసునూరి సురేష్, మరియు కార్యవర్గ సభ్యులు గా శేరి రమేష్, సుంకరినేని నాగేశ్వరావు, పసునూరి వెంకటేశ్వర్లు, పిల్లల రమేష్, పసునూరి రాములు, శేరి సంజీవ, తెడ్డు సంపత్, తూటి మధు, శేరి శ్రీనివాస్, తుమ్మేటి యాదగిరి ఎన్నికైనట్లు ప్రకటించారు.కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా సంఘం అధ్యక్షులు ధమరాశెట్టి ఉత్తరయ్య, డివిజన్ నాయకులు నాగిశెట్టి ప్రసాద్, మహాలక్ష్మి వెంకటనర్సయ్య, లింగిడి వెంకటేశ్వర్లు, ఖానాపూర్ సంఘం అధ్యక్షుడు ఉప్పు రాజు, లాదినేని ఎల్లయ్య, జల్లి మధు తదితరులు పాల్గొన్నారు..

# చిన్నారిని ఆశీర్వదించిన సర్పంచ్ రాధిక శ్రీనివాస్



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 11:** గణపురం మండల కేంద్రం లో పోలవేణి రాణి – రమేష్ కూతురు నూతన పల పుష్పలంకరణ వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ రాధిక శ్రీనివాస్ వారి వెంట యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు పోషాల మహేష్ గౌడ్ మైనార్టీ మండల నాయకులు జానీ సీనియర్ నాయకులు పెండ్యాల సాంబయ్య నాయకపు రఘుపతి పెండ్యాల శ్రీనివాస్ అల్లం స్వామి తదితరులు ఉన్నారు.

# పోచమ్మ గుడి వద్ద నర్సరీ ఏర్పాటును విరమించుకోవాలి

**నారాక్కపేట గ్రామ నాయకుల డిమాండ్**



**నల్లబెల్లి, జనవరి 11( ప్రజా జ్యోతి):** నల్లబెల్లి మండలం నారాక్కపేట గ్రామంలో గల పోచమ్మ ఆలయ ప్రాంగణంలో నర్సరీ ఏర్పాటు చేసే నిర్ణయాన్ని గ్రామపంచాయతీ పాలకవర్గం వెంటనే విరమించుకోవాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం గ్రామంలో విలేకరులతో నాయకులు మాట్లాడుతూ.భక్తుల మనోభావాలకు విరుద్ధంగా వ్యవహరించవద్దని కోరారు.పోచమ్మ గుడి వద్ద నర్సరీ ఏర్పాటు చేయడం వల్ల బోనాల పండుగ సమయంలో మహిళలకు, భక్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని, బతుకమ్మ ఆడుకోవడానికి స్థలం ఉండదని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సిడిఎఫ్ నిధులతో భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టారని, ఇప్పుడు అదే స్థలంలో నర్సరీ ఏర్పాటు చేయడం సరికాదని పేర్కొన్నారు.ఈ విషయంపై ఇప్పటికే మండల అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదని వారు మండిపడ్డారు. గతంలో నర్సరీ ఎక్కడైతే ఉండేదో, అక్కడే తిరిగి ఏర్పాటు చేయాలని సూచించారు.?ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీపతి సుమన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పోగుల కుమారస్వామి, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు కుంచాల రాజు, నాయకులు అడుపా రాజు, పాక కుమారస్వామి, దండెం రాజేష్, అడిచర్ల శ్రీనివాస్, వైనాల సురేష్, గజ్జి క్రాంతి, బోడిగే సుమన్, కలిమి రాకేష్, వారికల శ్రీను, గొర్రె అఖిల్, మాట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అడ్డు పడుతున్న బిఆర్ఎస్ నాయకులు

**ప్రభుత్వ నిధులతో చేపట్టిన రోడ్డు పనులను అడ్డుకుంటున్నారూ**

**ఏటూర్ నాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మండల ఇన్చార్జి -ఇర్స వడ్ల వెంకన్న**



**ఏటూర్ నాగారం జనవరి 11 ప్రజా జ్యోతి :** ఏటూరు నాగారం మండల కేంద్రంలో ముక్కెర లాలయ్య ఇంటి వద్ద నుంచి హనుమాన్ ఆలయం వరకు ప్రభుత్వం సుమారు రూ.2 కోట్ల 50 లక్షలు నిధులు విడుదల చేసి చేపట్టిన అభివృద్ధి పనులు రాజకీయ కక్షతో అడ్డంకులకు గురవుతున్నాయని గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మండల ఇన్చార్జి ఇర్స వడ్ల వెంకన్న. ములుగు జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్. మాజీ మండల అధ్యక్షుడు సీనియర్ నాయకులు చిటమట రఘు. మైనార్టీ అధ్యక్షుడు అయూబ్. ఖలీల్. మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య. మాజీ జెడ్పిటిసి సీనియర్ నాయకులు నామకరం చంద్ గాంధీ. జిల్లా నాయకులు ముక్కెర లాలయ్య. తాజ్. శివాలయం చైర్మన్ ప్రసాద్. ఏటూర్ నాగారం ఆత్మా చైర్మన్ కర్ల అరుణ. తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఏటూర్ నాగారం మండల కేంద్రంలో ముక్కెర లాలయ్య ఇంటి వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకంను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం సందర్శించారు. శిలాఫలకం వద్ద నుండి హనుమాన్ ఆలయం వరకు గ్రామంలో పర్యటిస్తూ రోడ్డు సైడ్ కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ రోడ్డు అభివృద్ధి పనులను 2025 నవంబర్ 24న తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారికంగా ప్రారంభించారు. అనంతరం స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలు రావడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చి పనులు తాత్కాలికంగా నిలిచిపోయాయి.ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం, సంబంధిత టెండర్ పొందిన కాంట్రాక్టర్ తిరిగి పనులు ప్రారంభించగా, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, అలాగే గ్రామ సర్పంచ్ శ్రీలతలు ఈ అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.గ్రామానికి ఎంతో అవసరమైన రోడ్డు నిర్మాణాన్ని రాజకీయ కారణాలతో నిలిపివేయడం అన్యాయమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న తమకు ఇప్పుడు ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పనులు చేపడితే, వాటిని అడ్డుకోవడం ప్రజల అభివృద్ధిని నిరాకరించడమేనని వారు మండిపడుతున్నారు.ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పందిస్తూ, బిఆర్ఎస్ నాయకుల తీరును తీవ్రంగా ఖండించారు. అభివృద్ధి కార్యక్రమాలను రాజకీయాలకు అతీతంగా చూడాలని, గ్రామ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలని వారు డిమాండ్ చేశారు. వెంటనే అడ్డంకులు తొలగించి పనులు నిరాఘాటంగా కొనసాగించేందుకు అధికారులు జోక్యం చేసుకోవాలని కోరారు.ప్రభుత్వం ప్రజల కోసం మంజూరు చేసిన నిధులను రాజకీయ లాభాల కోసం అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఇటువంటి చర్యలను గ్రామస్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు.

మంత్రి ధనసరి అనసూయా డాక్టర్ సీతక్క గ్రామ అభివృద్ధికి కోట్ల రూపాయలు కేటాయిస్తూ అభివృద్ధి ద్వేయంగా పనిచేస్తున్నారని అన్నారు. గ్రామంలో సెంట్రల్ లైటింగ్. బస్ డిపో. కరకట్ట నిర్మాణానికి నిధులు కేటాయింపు. భూటారం గ్రామాన్ని ముప్పు నుంచి కాపాడడానికి కరకట్ట నిర్మాణానికి 1కోటి రూపాయలు కేటాయింపు. ప్రతి వాడవాడల సీసీ రోడ్ల నిర్మాణం సైడ్ కాలువల నిర్మాణం. మహిళా సంఘాలకు పావుల వడ్డీ రుణాలు అందజేత. నిరుపేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ. రేషన్ కార్డులు. సన్న బియ్యం. రైతులకు రుణమాఫీ.200. మీటర్ల ఉచిత విద్యుత్ సరఫరా.500 లకే గ్యాస్ సిలిండర్. ప్రపంచ స్థాయిలోనే గొప్పగా గుర్తింపు పొందే విధంగా మన ములుగు జిల్లా తాడువాయి మేడారంను అభివృద్ధి చేస్తున్న ఘనత సీతక్క ది. నిత్యం ప్రజల మధ్యలో ప్రజా శ్రేయస్సు కోసం. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు అభివృద్ధి చూసి ఓర్వలేక జీర్ణించుకోలేక బిఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి ప్రజా ప్రభుత్వం పై అక్కస్ తో అభివృద్ధిని అడ్డుకుంటూ . ప్రజలకు మాయమాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేయడమే లక్ష్యంగా చేసుకొని సోషల్ మీడియాలో మతిభ్రమించి తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని బిఆర్ఎస్ నాయకుల తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. అభివృద్ధికి అడ్డుపడుతూ తమ పద్ధతులు మార్చుకోకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖలీల్ .సర్వ అక్షిత్ కుమార్.ఎండి గౌస్. సరికొప్పుల శ్రీనువాస్. రంజిత్. గంపల శివకుమార్. ఇర్సవడ్ల కిరణ్.కర్ల తరుణ్. పడిదల హనుమంతు. బిక్షపతి. కృష్ణ. పోలబోయిన గోపాల్. కాటుకూరి రాధిక. కోపుల శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.

# హలో ఉద్యమ కళాకారుడా

# చలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్ హైదరాబాద్

**ఉద్యమ కళాకారుల సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు : గుగ్గిళ్ళ ఎల్లన్న**



**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 11 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ సాంస్కృతిక సారధిలో ఉద్యోగాల సాధనకై ఈ నెల 20న ఇందిరా పార్కు ధర్నా చౌక్ హైదరాబాదులో తలపెట్టిన తెలంగాణ ఉద్యమ కళాకారుల పోరు దీక్షను విజయవంతం చేయాలని కోరుతూ జనగామ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉద్యమ కళాకారుల సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు గుగ్గిళ్ళ ఎల్లన్న ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి గజవెల్లి ప్రతాప్, రాష్ట్ర కమిటీ సభ్యుడు పిల్లుట్ల ఉమాపతి ముఖ్య అతిథులుగా పాల్గొనగా ఉద్యమ కళాకారుల పోరు దీక్ష వాల్ పోస్టర్ ను జనగామ జిల్లా ఉద్యమ కళాకారులు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్ర సాధన కోసం తమ ఆటపాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచి తెలంగాణ సాధించుకున్నామని, అయినప్పటికీ ఉద్యమ కళాకారులకు ఎలాంటి ఉపాధి లేకుండా నిరాశ్రయులుగా, దీనస్థితిలో బతుకుతున్నారని, ఈ ప్రజా ప్రభుత్వంలో సాంస్కృతిక సారధిలో 1000 ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ ఈనెల 20వ తేదీన తలపెట్టిన పోరు దీక్షను విజయవంతం చేయాలని, జనగామ జిల్లాలోని ఉద్యమ కళాకారులందరూ మరియు 33 జిల్లాల కళాకారులందరూ ఈ పోరు దీక్షలో పాల్గొనాలని జనగామ జిల్లా అధ్యక్షుడు గుగ్గిల ఎల్లన్న పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు అందే సోమన్న, ముఖ్య సలహాదారులు చట్ల కుమారస్వామి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గజవెల్లి శివాజీ, ఉపాధ్యక్షులు గడ్డం రాజు, కంతి నర్సింగరావు, కోశాధికారి బూరుగు రవి గౌడ్, సంయుక్త కార్యదర్శి దాసరి మల్లేశం, ముచ్చన్నపల్లి సంధ్య, ప్రచార కార్యదర్శి మాచర్ల రమేష్, కార్యవర్గ సభ్యులు దామెర లావణ్య, మునిగాల రజిత, శైలజ, గడ్డం జమదగ్ని, డప్పు సునీల్, గజవెల్లి రాజశేఖర్, డప్పు సోమేశ్, తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కళ కాంగ్రెస్ తోనే సాధ్యం

# కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్

**కొడకండ్ల, జనవరి 11 (ప్రజాజ్యోతి) :** పేద ప్రజల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం అవుతుందని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. ఆదివారం గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్లు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేసిందని అన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు ప్రతి గ్రామంలో అర్హులైన ప్రజల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే యశస్వి నీ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సమ్మ నాయకత్వంలో గ్రామంలో మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు త్వరలో మంజూరు కాబోతున్నాయనీ అన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మసురం రవీందర్, వార్డ్ సభ్యులు కోట రాజు, అందే అరుణ్ కుమార్, ఆది అండాలు వెంకన్న, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సమ్మక్క సారలమ్మ జాతర తెలంగాణ ఆత్మ గౌరవ ప్రతీక

**ప్రపంచానికి జాతరను పరిచయం చేస్తాం**

**జాతర కోసం 251 కోట్లు వెచ్చిస్తున్నాం**

**15 కల్లా జాతర పనులు పూర్తి**

**మేడారం లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



**ఏటూర్ నాగారం జనవరి 11 ప్రజాజ్యోతి**

సమ్మక్క సారలమ్మ జాతర కేవలం గిరిజనుల పండుగ మాత్రమే కాదు ఈ వేడుక తెలంగాణ గుండె చప్పుడు ఆత్మ గౌరవ ప్రతీక అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన మేడారంలో జాతర పనులను మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ తో కలిసి జాతర ఏర్పాట్ల పై సమీక్షించి తదుపరి మీడియా తో మాట్లాడారు. ఆతరువాత అమ్మవారులను దర్శించుకున్నారు. సమ్మక్క సారలమ్మ జాతర విశిష్టతను, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పేలా శాశ్వత నిర్మాణాలతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు జరుగుతున్నాయని తెలిపారు. ఈ జాతర ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం 251 కోట్లు ఖర్చు చేస్తుందని ఇందులో జాతర నిర్వహణ కోసం 150 కోట్లు శాశ్వతంగా గుడి నిర్మాణ పనులకు గాను 101 కోట్లు విచ్చిస్తున్నట్లు వివరించారు. నిధుల ఖర్చు చేయాల్సిన పనులు అన్ని విషయాలను మేడారంలో సమీక్షించి ఇక్కడికి ఇక్కడే నిర్ణయాలు చేసినట్లు డిప్యూటీ సీఎం మీడియాకు వివరించారు. రెండు రోజుల్లో పనులు పూర్తి కాబోతున్నాయని తెలిపారు. ఇప్పటికీ జాతర పనులు సగటున 85శాతం పూర్తి చేశారు. మిగిలిన పనులు 15వ తేదీ వరకు పూర్తి చేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. జాతర సందర్భంగా అవసరమైన నిధులు విడుదల చేశాం, పూర్తి చేసిన పనులకు 24గంటల్లో బిల్లులు మంజూరు చేస్తున్నామని డిప్యూటీ సీఎం అధికారులకు తెలిపారు. గతం లో జాతర నిర్వహణకు 75 కోట్లు, 100 కోట్లు ఖర్చూ చేస్తే తమ ప్రభుత్వం 251 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు.ప్రధానంగా ఆరోగ్య, విద్యుత్, పంచాయతీ శాఖ అధికారులు జాతర పూర్తి అయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలని వీరితో పాటు యావత్ శాఖల సిబ్బంది అధికారులు జాతర ను సీరియస్ గా తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ, మేడారానికి ఈ రోజు ప్రతి గంటకు సగటున వెయ్యి వాహనాలు చేరుకున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో వాహనాల రాక మరింతగా పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ రోజు దాదాపు ఐదు లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని వెల్లడించారు. మేడారం జాతర పనులపై తాను అక్కడే ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తానని మంత్రి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, జాతర సమయంలో ప్రజల కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. తొక్కిసలాట వంటి సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రౌడ్ కంట్రోల్‌కు అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు తమ శాఖ పూర్తిగా సిద్ధంగా ఉందని తెలిపారు.అనంతరం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, మేడారం జాతరను కేవలం రాష్ట్ర స్థాయిలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మేడారం జాతర తెలంగాణ గుండె చప్పుడుగా, ఆదివాసీల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని వ్యాఖ్యానించారు. జాతరకు సంబంధించిన నిధులు, అవసరమైన సామగ్రి అన్నింటినీ తక్షణమే మంజూరు చేసినట్లు తెలిపారు.

ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారానికి రానున్న నేపథ్యంలో అక్కడే కేబినెట్ సమావేశం నిర్వహించేలా ప్రణాళిక రూపొందించినట్లు ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జాతర పర్యవేక్షణ కోసం రూ.150 కోట్లను విడుదల చేశామని, ఇందులో దేవాలయానికి మాత్రమే రూ.101 కోట్లను వెచ్చించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ మేడారం మహాజాతరను అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

**మేడారం జాతర పనులపై ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక సమీక్ష.**

**మేడారం మాస్టర్ ప్లాన్‌తో దర్శన సామర్థ్యం పెంపు.**

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న మేడారం జాతర పనుల పురోగతిపై ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మేడారంలో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర తొలుత జాతర పనుల వివరాలను మంత్రులకు వివరించారు. దాదాపు పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను ఈ నెల 15వ తేదీలోపు పూర్తిచేస్తామని ఆయన వెల్లడించారు. ఆర్‌అండ్‌బీ శాఖకు సంబంధించిన కొన్ని పనులు స్వల్పంగా మిగిలి ఉన్నప్పటికీ, నిత్యం భక్తుల రద్దీ దృష్ట్యా కొంత ఆలస్యం అయినా నిర్ణీత గడువులోగా అన్ని పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.మేడారం మాస్టర్ ప్లాన్‌లో భాగంగా మేడారం ప్రాంతాన్ని పూర్తిగా కోర్ ఏరియా, పెరిఫెరల్ ఏరియాలుగా విభజించినట్లు కలెక్టర్ తెలిపారు. కోర్ ఏరియాలో కేవలం దేవాలయ ప్రాంతం మాత్రమే ఉండేలా రూపకల్పన చేశామని చెప్పారు. గత జాతరలో కోర్ ఏరియా విస్తీర్ణం సుమారు 32 వేల చదరపు అడుగులు ఉండగా, ఈసారి దాన్ని 54 వేల చదరపు అడుగులకు పెంచినట్లు వివరించారు.గతంలో ఒకేసారి సుమారు 3 వేల మంది భక్తులు దర్శనం చేసుకునే అవకాశం ఉండగా, ఈసారి ఒకేసారి 8 వేల మంది భక్తులు దర్శనం చేసుకునేలా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించినట్లు తెలిపారు. మేడారం జాతర లైవ్ కవరేజ్‌కు అనుకూలంగా నాలుగు మీడియా వాచ్ టవర్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.గద్దెల ప్రాకారాన్ని గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా రూపొందిస్తూ మొత్తం 8 గేట్లను నిర్మించామని, ప్రాకార గోడలపై ఆదివాసీ జీవనశైలి ప్రతిబింబించేలా ప్రత్యేక శిల్పాలను చెక్కినట్లు కలెక్టర్ సమీక్ష సమావేశంలో వివరించారు. జాతర ఏర్పాట్లన్నీ సంప్రదాయాలకు భంగం కలగకుండా, భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టినట్లు అధికారులు మంత్రులకు వివరించారు.అనంతరం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులతో పనుల పురోగతిని విడివిడిగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్‌అండ్‌బీ శాఖ పనులను నిర్దిష్ట గడువులోగా అన్ని పనులు తప్పనిసరిగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.జాతర క్యూ లైన్లకు సంబంధించిన పనుల పురోగతిని ఈఈ పంచాయతీ రాజ్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా రెండు క్యూ లైన్ కాంప్లెక్స్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. ప్రాకారం మరియు క్యూ లైన్ మధ్య సుమారు 12 అడుగుల లోతు వ్యత్యాసం ఉన్న ప్రాంతాలను మట్టితో నింపి ఈ నెల 15లోపు పూర్తి చేస్తామని తెలిపారు. క్యూ లైన్ల కోసం మొత్తం 1,086 రైలింగ్ ఫ్యాబ్రికేషన్ సిద్ధంగా ఉన్నట్లు వివరించారు.దేవాలయ పరిసరాల్లో ల్యాండ్‌స్కేపింగ్ పనులపై జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ వివరణ ఇచ్చారు. ఆలయం వెనుక భాగంలో ఒక భాగం పనులు పూర్తయ్యాయని, మరో ప్రాంతంలో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.విద్యుత్ శాఖకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులు మంత్రికి వివరించారు. రెండు సబ్ స్టేషన్ల నుంచి మేడారానికి విద్యుత్ సరఫరా చేస్తున్నామని, షార్ట్ సర్క్యూట్‌లు, విద్యుత్ చోరీలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు.

**పారిశుద్ధ్య పనులపై డీపీఓ** నుంచి వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి, కుంభమేళాను ఉదాహరణగా తీసుకుని అక్కడ అమలు చేసిన ఉత్తమ విధానాలను మేడారంలోనూ అనుసరించాలని ఆదేశించారు. పరిశుభ్రత విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని స్పష్టం చేశారు.రవాణా ఏర్పాట్లపై ఆర్‌టీసీ డీఎం వివరాలు అందజేశారు. జాతర కోసం మొత్తం 3,600 బస్సులను 51 పాయింట్ల నుంచి నడుపుతున్నామని తెలిపారు. గత జాతరలో సుమారు 16 లక్షల మంది భక్తులు ఆర్‌టీసీ బస్సుల్లో ప్రయాణించగా, ఈ ఏడాది దాదాపు 20 లక్షల మంది భక్తులు బస్సుల్లో జాతరకు రానున్నట్లు అంచనా వేస్తున్నామని వెల్లడించారు. ప్రజారోగ్యంపై ములుగు జిల్లా డీఎంహెచ్‌వో శాఖ పనులను వివరించారు. గద్దెల సమీపంలోని టీటీడీ కళ్యాణ మండపంలో 50 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేశామని, అలాగే 30 పెరిఫెరల్ హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదనంగా '108' అంబులెన్స్ 30 అందుబాటులో ఉంచుతున్నామని వివరించారు. దీనిపై స్పందించిన మంత్రి, 24ఇ7 స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో ఉండేలా చూడాలని స్పష్టం చేశారు.

పోలీస్ శాఖ ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ సుదీర్ రామ్‌నాథ్ కేకన్ వివరాలు వెల్లడించారు. జాతర విధులకు మొత్తం 13 వేల మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నట్లు తెలిపారు. 480 సీసీ కెమెరాలు, 20 డ్రోన్‌లతో నిఘా ఏర్పాటు చేశామని, నేర నియంత్రణ కోసం పొరుగు జిల్లాల నుంచి ప్రత్యేక బృందాలను కూడా మోహరించినట్లు చెప్పారు. అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకునేలా ముందస్తు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. దేవాలయ లైటింగ్‌కు సంబంధించి, టీటీడీలో పని చేసిన అనుభవం కలిగిన ప్రత్యేక ఏజెన్సీని నియమించినట్లు అధికారులు మంత్రులకు వివరించారు. లైటింగ్ ప్రోటోటైప్‌ను మంత్రులకు ప్రదర్శించగా, లైటింగ్ పూర్తిగా ఆదివాసీ సంస్కృతి ప్రతిబింబించేలా ఉండాలని మంత్రులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ, మేడారానికి ఈ రోజు ప్రతి గంటకు సగటున వెయ్యి వాహనాలు చేరుకున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో వాహనాల రాక మరింతగా పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ రోజు దాదాపు ఐదు లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని వెల్లడించారు. మేడారం జాతర పనులపై తాను అక్కడే ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తానని మంత్రి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, జాతర సమయంలో ప్రజల కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. తొక్కిసలాట వంటి సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రౌడ్ కంట్రోల్‌కు అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు తమ శాఖ పూర్తిగా సిద్ధంగా ఉందని తెలిపారు.అనంతరం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, మేడారం జాతరను కేవలం రాష్ట్ర స్థాయిలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మేడారం జాతర తెలంగాణ గుండె చప్పుడుగా, ఆదివాసీల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని వ్యాఖ్యానించారు. జాతరకు సంబంధించిన నిధులు, అవసరమైన సామగ్రి అన్నింటినీ తక్షణమే మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారానికి రానున్నట్లు వెల్లడించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జాతర పర్యవేక్షణ కోసం రూ.150 కోట్లను విడుదల చేశామని, ఇందులో దేవాలయానికి మాత్రమే రూ.101 కోట్లను వెచ్చించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ మేడారం మహాజాతరను అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఫైనాన్స్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర, జిల్లా ఎస్పీ రామ్‌నాథ్ కేకన్, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్ అండ్ బి ఈ ఎన్ సి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీఓ వెంకటేష్, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.